

3

## అమరుల బలిదానం, కెసిఆర్ దీక్ష ఫలితమే తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక



ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 3 జూన్ 2025 పేజీలు : 13



# ప్రజా సంక్షేమం.. పారదర్శక సుపరిపాలన అందించడమే ధ్యేయం

### రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ:**

ప్రజా సంక్షేమం..పారదర్శక సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా.. నల్గొండ జిల్లా పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించిన అవతరణ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌లతో కలిసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. నల్గొండ జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ కోసం నల్గొండ గడ్డమీద 11 రోజుల పాటు ఆమరణ - మిగతా 13లో



## కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలి

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

3



## మెరుగైన విద్యుత్తు సేవలందించాలి: ఉత్తమ్

**భానుపురి**

ప్రజలు, రైతులకు మెరుగైన విద్యుత్తు సేవలందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని జమ్మిగడ్డలో రూ. 7.61 కోట్లతో నిర్మించిన విద్యుత్తు సర్కిల్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు విద్యుత్తు శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలన్నారు. వ్యవసాయానికి నిరంతరం విద్యుత్తును సరఫరా చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఈ బి.ఫ్రాంక్లిన్‌ని కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించారు.

## మార్పే లక్ష్యం... అభివృద్దే ధ్యేయం



- గత పాలకులు కోట్లు మింగారు...అభివృద్ధి మరిచారు
- జరుగుతున్న అభివృద్ధి, బయటపడుతున్న అవినీతిని జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారు
- నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఈశ్వర బంధం పునః ప్రారంభం

ఎమ్మెల్యే బిఎల్ఆర్

3

# విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదవాలి





సీఐ జి.జనార్దన్ గౌడ్

**హాలియా,జూన్2(ప్రజా జ్యోతి) :** క్రమశిక్షణ పట్టుదలతో విద్యార్థులు చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.జనార్దన్ గౌడ్ అన్నారు.సోమవారం హాలియా పట్టణం గ్రామ పోలీస్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసించి గడచిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులను అభినందిస్తూ మెడల్ అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.సీఐ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో రాణించి ఐఐటీ,ఐపీఎస్,ఐఏఎస్ లను సాధించి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు.పేదరికాన్ని జయించే శక్తి ఒక విద్యకే ఉందని తాము ఈ స్థాయిలో ఉన్నామంటే చదివే ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గడచిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 574 మార్కులు సాధించిన పి.హర్షిత్ అనే విద్యార్థి పై చదువులు చదివి స్తోమత లేకపోవడంతో హాలియా ఎస్ఐ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి ఇంటర్మీడియట్ అభ్యసించేందుకు రెండు సంవత్సరాల పాటు అయ్యే ఖర్చులను తానే చెల్లిస్తానని విద్యార్థికి భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్ ఐ సతీష్ రెడ్డి దాతృత్వంతో పలువురు అభినందించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి,ఎంఈవో గుండా కృష్ణమూర్తి, తహసిల్దార్ రఘు,ఆర్ ఐ నవీన్,విపివో శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరం అమరులైన జవాన్లకు నివాళులర్పిస్తున్న మాజీ ఐఏఎస్ అధికారులు

**కోదాడ ప్రభాస ఆత్మీయ సమితి సభ్యులు**

**ఆపరేషన్ సిందూర్ ఘటన చారిత్రాత్మకం**




**కోదాడ టౌన్ ,జూన్ 2 (ప్రజా జ్యోతి):** పాకిస్తాన్లోని ఉగ్రవాదులను మట్టు పెట్టేందుకు త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర ఘటన చారిత్రాత్మకమని విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎంవి రెడ్డి బురి రామయ్యలు పేర్కొన్నారు సోమవారం హైదరాబాదులో చైతన్యపురి అపోలో కాన్ఫరెన్స్ హాల్లో కోదాడ ప్రవాసఆత్మీయ సమితి. సెల్యూట్ టు సోల్జర్స్ పేరుతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు... దేశ భద్రత రక్షణలో త్రివిధ దళాలు నిబద్ధతతో పనిచేసేయని వారి సేవలను గుర్తించాలన్నారు.. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న మేజర్ సాయి భార్గవ్ తన అనుభవాలను వివరిస్తూ పాకిస్తాన్ డ్రోన్లను ఎలా తిప్పి కొట్టామో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ అధికారులు స్వర్ణ రెడ్డి స్వామి నరసింహారెడ్డి రామనాథం సుదర్శన్ దయాకర్ రెడ్డి నరసయ్యలను ఘనంగా సత్కరించారు.. సంఘోజు నాగాచారి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో అపోలో అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రిన్సిపల్ మధుసూదన్ చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు కోదాడ ఆర్పీఎస్ సమితి సభ్యులు అంజయ్య శ్రీనివాస్ కళింగరావు సతీష్ వెంకటేశ్వరరావు నారాయణరావు శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



రామన్నపేట జూన్ 2 ( ప్రజా జ్యోతి) రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించి అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ14 సంవత్సరాల కెసిఆర్ గారి ఉద్యమాన్ని సకల జనుల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఎందరో త్యాగదనుల కృషి అని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గొరిగే నరసింహ పున్న వెంకటేశం ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య జంగిలి నరసింహ నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య ఎండి ఎజాస ,వివిధ గ్రామాల అధ్యక్షులు పైల్ల ప్రతాపరెడ్డి ,గర్దాస్ విక్రమ్ గంగుల రాఘవరెడ్డి, బుర్ర శ్రీశైలం, నాయకులు మోటి రవీందర్, పులిపలుపుల వీరస్వామి బొడ్డుపల్లి రాజు ఎడ్ల రామచంద్రారెడ్డి ,అంతటి మల్లేశం నల్ల సైదులు మేడి కృష్ణ, రేముడాల వెంకన్న కల్లూరి నరేష్ ఎండి అంజద్ వంగాల సాయికుమార్ గట్టు శేఖర్, పండుగ వెంకన్న, నోముల లింగస్వామి ,మేకల రాములు నోముల పెద్ద ,శంకర్ ,మల్లెబోయిన ,కృష్ణ ,మల్లయ్య అంజయ్య ,నరసింహ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని అంబెడ్కర్ విగ్రహానికి వినతి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలోని డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోచంపల్లి మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు

మన్నె పద్మ రెడ్డి, నోముల ఎల్లా రెడ్డి, గోడల్ల ప్రభాకర్ గౌడ్, మట్ట సుదర్శన్, సతయ్య పాల్గొన్నారు.

## వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వండి

**విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి**

**పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు**





**కోదాడ టౌన్ ,జూన్ 2 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని వ్యాయామం తోటే చక్కటి ఆరోగ్యం లభిస్తుందని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం, ఆహార పదార్థాల కల్తీ,ఉరుకుల,పరుగుల జీవితాలతో, మానసిక ఒత్తిడి వల్ల అనేక ఆనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయన్నారుఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలన్నారు. ముఖ్యంగా విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పలు రకాల వ్యాధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, పొట్ట జగన్మోహన్ రావు, పందిరి రఘువర ప్రసాద్, విద్యాసాగర్, గడ్డం నరసయ్య, చిగురుపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేత



**హుజూర్ నగర్ జూన్ 02(ప్రజా జ్యోతి)** బక్క మంతులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మమూలవిరాట్ విగ్రహదాతలు ఆకుల రాము రజని భజన బృందం ఆధ్వర్యంలో దాతల సహకారంతో విరాళాలను సేకరించి సోమవారం అన్నమయ్య భజనమండలి వ్యవస్థాపకఅధ్యక్షులు బాచిమంచి కొండయ్య కాల్వపల్లి గ్రామ సాయిబాబాగుడి నిర్మాణ కర్త చైర్మన్ ముక్కా ధణేష్ చేతుల మీదుగా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి గుడిచైర్మన్ సిలువేరు నాగేశ్వరావు నాగమణి దంపతులకు 375 కేజీ బియ్యం 200 కేజీ కూరగాయలు 15 వేల రూపాయలనగదు 30 కేజీ మంచినూనె 2000 వాటర్ గ్లాసులు అందచేయడం జరిగింది.

# కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలి







హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్

**నిడమనూరు,జూన్ 2 (ప్రజాజ్యోతి):**కక్షిదారుల కేసులు త్వరగా పరిష్కరించి సత్వర న్యాయం అందించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. సోమవారం వర్చువల్ విధానంలో నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, నివాసాన్ని ప్రారంభించారు. ప్రత్యక్ష విధానంలో నల్లగొండ జిల్లా న్యాయమూర్తి ఎం నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ ప్రజలకు చేరువ అయ్యేందుకు కోర్టు భవన నిర్మాణాలు తప్పనిసరి అన్నారు. నిడమనూరు జూనియర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు లో లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి కృషి ఎంతగానో ఉందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి ఎం నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మరెక్కడా లేని సౌకర్యవంతంగా కోర్టు భవన నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కోర్టు భవనాల నిర్వహణ కూడా సక్రమంగా చూసుకోవాలన్నారు. ప్రతి ఆరు నెలలకోసారి కోర్టును పరిశీలిస్తానని చెప్పారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో వినతులు, విజ్ఞాపనల మేరకు నిడమనూరు కోర్టు ఏర్పాటు చేసుకుందామని చెప్పారు.సివిల్ కేసులు అధికంగా ఉన్నందున మరో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయమూర్తుల బృందానికి విజ్ఞప్తి చేశారు. కోర్టు ప్రారంభోత్సవ సందర్భంగా సర్వమత ప్రార్ధనలు, మొట్టమొదటి కేసును మిర్యాలగూడ ఇన్చార్జ్ న్యాయమూర్తి పవన్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు సంతోష్ ఆనంద్, వేణు, జిల్లా అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, పెద్ద సంఖ్యలో న్యాయవాదులుఉన్నం చిన్న వీరయ్య,, ఉన్నం సత్యనారాయణ, బొల్లం శ్రీనివాస్,కోర్టు ఉద్యోగులు, తదితరులు,పాల్గొన్నారు.

# అమరుల బలిదానం, కెసిఆర్ దీక్ష ఫలితమే తెలంగాణ

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

బిఆర్ఎస్ఆధ్వర్యంలో

ఘనంగాఆవిర్భావదినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ,జూన్ 02, ( ప్రజా జ్యోతి ):** అమరుల బలిదానం, కెసిఆర్ ఉద్యమం, దీక్ష ఫలితంగానే ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్,తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయ శంకర్ సార్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి వందన సమర్పణ చేశారు. జాతీయ జెండాను అనంతరం పార్టీ జెండాను భాస్కర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్,ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. మక్దూమ్ పాషా, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఎండి. షెహనాజ్ బేగం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎండి. మాజీద్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి.



షోయబ్, మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య, నల్లగంతుల నాగభూషణం, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, మహిళా కార్యదర్శి కోదాటి రమా, మహిళా నాయకులుధనమ్మచిత్రం,ఉమా,స్వర్ణలత,రాధ, బుజ్జి మరియు పార్టీ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

**హాలియా,జూన్2(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హాలియా పురపాలక సంఘం కార్యాలయం నుండి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అభివృద్ధి పట్ల నమ్మకం పాలక వ్యవస్థ పట్ల విశ్వాసం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పెల్లి చంద్రకళ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, మున్సిపల్ మేనేజర్ మహమ్మద్ రఫీ



ఖాన్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భువనగిరి,జూన్ 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి మండలం మరియు పట్టణానికి,సంబంధించిన 264,కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,చెక్కులుమరియు 2కోట్ల,64లక్షల 30,వేల రూ, అదే విధంగా 52,సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసిన భువనగిరి నియోజకవర్గం,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,హయాంలో సీఎం రేవంత్ రెడ్డి,తెలంగాణ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని అనేక రకాల సంక్షేమ పథకాలను,ప్రవేశపెట్టడం జరిగిందని,దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి 10,0000 50.0000 కొరకు దరఖాస్తు చేసుకున్న,అర్హులైన వారికి త్వరలో ప్రొసీడింగ్స్ అందజేస్తామని అన్నారు. ప్రజాప్రభుత్వం ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు.భువనగిరి నియోజ కవర్గంలో అభివృద్ధి ని చూసి ప్రతిపక్ష పార్టీ లు ఓర్వలేక పోతున్నాయని వారికి అభివృద్ధి ఇష్టం లేదని అన్నారు.ప్రజలందరూ గమనిస్తున్నారని కుటుంబ రాజకీయలను తెరపైకి తెచ్చి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని మీరు ఆడే నాటకాలు ఎక్కువ రోజులు సాగవని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో ఆర్డిఓ కృష్ణారెడ్డి,తహసీల్దార్ అంజిరెడ్డి,ఏ ఓ,మందడి ఉపేందర్ రెడ్డి డిప్యూటీ తహెసిల్దార్ కోట్ల కళ్యాణ్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు ఎండీ నాజిమా సలవొద్దీన్,లయాక్ అహ్మద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

చండూరు జూన్ 2 (ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా చండూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో బి. యాదగిరి జాతీయ జెండా ఎగరవేశారు.వీరితోపాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్పే లక్ష్యం... అభివృద్దే ధ్యేయం






**గత పాలకులు కోట్లు మింగారు...అభివృద్ధి మరిచారు**

**జరుగుతున్న అభివృద్ధి, బయటపడుతున్న అవినీతిని జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారు**

**నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**ఈశ్వర బంధం పునః ప్రారంభం**

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గత పాలకుల అవినీతిపై పదునైన వాగ్బాణాలు సంధించారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాననీ... మార్పే లక్ష్యంగా పనిచేస్తాననీ... ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి చేసి చూపిస్తానని సవాల్ విసిరారు . తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని కళాభారతిలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కొక్క సమస్యను చూపుతూ అందులో జరిగిన అవినీతిని ఎత్తిచూపుతూ తాను చేసే పరిష్కారాన్ని వెల్లడించారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గాన్ని గాడిన పెట్టి అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు. ఈ క్రమంలో అభివృద్ధిని ఓర్వలేక, గతంలో జరిగిన అవినీతి వెలుగులోకి వస్తుండటంతో కొందరు జీర్ణించుకోలేక సోషల్ మీడియాకు ఎక్కి పనికిరాని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానంగా సాగర్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందన్నారు. పట్టణ జనాభా విపరీతంగా పెరగటం సాగర్ రోడ్డు ఒకటే ప్రత్యామ్నాయంగా ఉండటంతో రోజురోజుకి సమస్య జఠిలమవుతుందని ఈ నేపథ్యంలో రోడ్డు వెడల్పు చేయడమే కాక, తోపుడు బండ్ల డబ్బా కోట్లు తొలగించి వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఫ్లైఓవర్ కింద రెండు వైపులా అన్ని సౌకర్యాలతో మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లేదా 14 ఎకరాల్లో విస్తరించి ఉన్న పాత వడ్ల మార్కెట్ నిరుపయోగంగా ఉందని దాన్ని వినియోగం లోకి తీసుకువచ్చి చిరు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గతంలో



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు పేరిట 15.72 కోట్ల రూపాయలు మంజూరు కాగా పనులు మధ్యలోనే వదిలేసి కాంట్రాక్టర్ అడ్రస్ లేకుండా పోయారని గత పాలకుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం అన్నారు. 14.6 కోట్లతో ఏరియా ఆసుపత్రి పనులు ప్రారంభమైన నేటికి పూర్తి కాలేదన్నారు. ఆస్పత్రిలో తాము వచ్చిన తర్వాత మౌలిక వసతులు పెంచడంతోపాటు, ఆరోగ్యశాఖ మంత్రి తో మాట్లాడి నాలుగు డయాలసిస్ మిషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 10 కోట్ల నిధులతో పెద్ద( పందిర్ల చెరువు) చెరువుని మినీ ట్యాంక్ బాండ్ గా రూపు దిద్దేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, అక్కడ మట్టి కట్ట తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని, నిధులు మాత్రం స్వాహా అయ్యాయని ఆరోపించారు. అదే ప్రభుత్వంలో పట్టణంలోని మురికి అంతా చేరే చిన్న చెరువును మాత్రం కనీస అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని అన్నారు. గణేష్ మార్కెట్లో పార్కింగ్ కోసం 1.77 కోట్లు ఖర్చు చేసినట్లు లెక్కలు చూపుతున్నారని, కానీ అది ఎక్కడ కనిపించడం లేదని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ఇలాంటి మరమ్మత్తులకు నోచకోక నిర్లక్ష్యంగా వదిలేశారని అన్నారు. ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్లో ఇన్నేళ్లుగా ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని అన్నారు. తానే శ్రద్ధ తీసుకొని ఓపెన్ జిమ్ మరమ్మతులు చేయించానని తెలిపారు. వాకర్స్ కోసం సింథటిక్ ట్రాక్, తాగునీటి సౌకర్యం త్వరలోనే ఏర్పాటు చేస్తానని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ కోటి రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. శరవేగంగా లిఫ్ట్ పనులు :- నియోజకవర్గంలో 550 కోట్లతో ఐదు లిఫ్ట్ కి ఇరిగేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలోనే పూర్తి చేసి 15 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులోకి తీసుకొస్తామన్నారు. ఎడమ కాలవకు అనుసంధానం ఉన్న ప్రధాన మేజర్ల మరమ్మత్తుల కోసం 46 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి చివరి భూములకు సాగునీరు అందేలా కృషి చేస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని భీమారం - సూర్యాపేట రోడ్డును మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మరమ్మతులు చేపడతామన్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు తిరిగి స్వాధీనం చేసుకుంటాం :- నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి ప్రభుత్వ పరం చేసేలా కృషి చేస్తానన్నారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టే సమస్య లేదంటూ వెల్లడించారు. మార్కెట్ వికేంద్రీకరణలో భాగంగా మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ ను రెండుగా విభజించి ప్రజల సౌకర్యం కోసం రెండు మార్కెట్ యార్డ్ లు, రెండు పాలకవర్గాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివలన పార్టీ కోసం పనిచేసిన మరికొందరికి పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. ఈశ్వర బంధం పునః ప్రారంభం :- గతంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అమలు చేసిన ఈశ్వర బంధం కార్యక్రమాన్ని సోమవారం నుండి పునః ప్రారంభం చేస్తున్నట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన ప్రతినిర్వాసితుడి కుటుంబానికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానన్నారు. త్వరలోనే వారికి ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. రాబోయే తరాలు గుర్తుంచుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, తాను సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని సేవ చేయడమే లక్ష్యంగా వచ్చానంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి గాయం ఉపేందర్ రెడ్డి, రైతు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, క్రికెటర్ జానీ, గోదాల జానకిరామ్ రెడ్డి, పలు శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**నడిగూడెం ,జూన్ 2, ప్రజా జ్యోతి:** మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలలో, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం తహసిల్దార్ సరిత మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.మండల వ్యాప్తంగా జరిగిన వేడుకల్లో ఎంపీడీవో హరిసింగ్,ఎస్ఐ జి అజయ్ కుమార్, సూపరింటెంట్ విద్యాసాగర్, ఏవో దేవ ప్రసాద్, ఏపీఎం రామలక్ష్మి, విద్యుత్ ఏఈ సైదయ్య, గురుకుల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ నాయక్, కేజీబీవీ ఎస్ఓ వెంకటరమణ, జడ్పీహెచ్ఎస్ నడిగూడెం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,డాక్టర్ అఖిల,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, మండలంలోని గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, పార్టీ కార్యాలయాల వద్ద పార్టీ బాధ్యులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దున్నా శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చిల్లంచర్ల నారాయణ, పాత్రికేయులు మహమ్మద్ అఫ్జల్, ఏనుగుల వీరాంజనేయులు, నాయకులు జలీల్ వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ ఔషధ గిడ్డంగిని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి,రూరల్ జూన్ 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం వద్ద కేంద్రీయ ఔషధ,గిడ్డంగి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన,భువనగిరి ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దాదాపు 3 కోట్ల 6,లక్షల,రూ,తో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే భువనగిరి నియోజకవర్గ సమస్యలను,గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ కృష్ణ రెడ్డి గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు డి ఈ, రాజన్,ఏ ఈ,రాధాకృష్ణ ఇంజనీర్ అజీజ్.కాంట్రాక్టర్ మధు బాబు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి రవి కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు రేఖ.బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు**


**మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ తల్లికి వినతి**

**సంస్థాన్ నారాయణపురం,**

**జూన్ 02, (ప్రజాజ్యోతి)** : కెసిఆర్ 14 ఏళ్ల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని సంస్థాన్ నారాయణపురం మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్రి నరసింహ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్రి నరసింహ మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కెసిఆర్ అనేక ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సహకారం చేశాడన్నారు. లక్షలాది మందిని ఉద్యమంలో పాల్గొనేటట్లు చేశాడన్నారు. కెసిఆర్ ప్రజలు చేస్తున్న పోరాటాలకు భయపడి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ప్రకటించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్, చిలువేరు బిక్షపతి, తెలంగాణ బిక్షం, జక్కిడి ధన్వంత రెడ్డి, జెక్కిడి యాదిరెడ్డి, బొడ్డుపల్లి



గాలయ్య, ఎడ్ల సత్తయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఏర్పుల అంజమ్మ, మహిళా యాదవ రెడ్డి, పానుగోతు పాండురంగ నాయక్, కట్టెల బిక్షపతి ,జక్కర్తి పాపయ్య, దోనూరు శేఖర్ రెడ్డి, కత్తుల సురేష్, వడ్డేపల్లి రాములు గడ్డం పెంటయ్య నాయకులు సిద్ధగోని శీను, చెరుకుపల్లి బీరప్ప వీరమల్ల జంగయ్య, పొట్ట నరసింహ, రాసాల వెంకటేష్, పగిళ్ల శ్రీకాంత్, సిరిపంగి గాలయ్య, చంద్రశేఖర్, గడ్డం అంజయ్య, ఉప్పల ఆంజనేయులు, కొప్పు రామకృష్ణ, కిరణ్, శ్రీను, ప్రభాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ తల్లికి మాజీ సర్పంచుల వినతి మాజీ గ్రామ సర్పంచులు



గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చుపెట్టిన బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని నిరసిస్తూ తెలంగాణ తల్లికి వినతిపత్రం అందజేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలువురు సర్పంచులు ఈ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు పాండురంగ నాయక్, కట్టెల బిక్షపతి, మైళా యాదవ రెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, కత్తుల సురేష్, జక్కర్తి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**చండూరు జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు, పోలీసులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముఖ్య నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన శాసనసభ్యులు. రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలి నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండడం అవసరం అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ మన రక్తంలో మన దేశం మన రాష్ట్రం అనే భావన ఉండాలి. మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యం గా ఉన్నాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలి నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అందరం కలిసి పని చేసి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సంకేతాన్ని ప్రజలకు పంపించాలి నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి. అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటాడు. స్వార్థంతో ఆలోచించే వారు నాయకులు కాలేరు క్యాంపు కార్యాలయ వేదిక ప్రజా సమస్యల %ఎష్ట్ర% పరిష్కార వేదికగా ఉండాలనే సొంత ఖర్చుతో ఆధునికరించాము క్యాంపు కార్యాలయం నాది కాదు మీది, నియోజకవర్గ ప్రజలది. తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్ష



## మతిస్థిమితం సరిగా లేక తప్పిపోయిన మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



పెన్ పహాడ్ మండలం జూన్ 2(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామానికి చెందిన కుక్కడపు భాగ్యమ్మ 46 సంవత్సరాలు భర్త చనిపోవడంతో గత ఎనిమిది సంవత్సరాలుగా ఆమె తమ్ముడు కీర్తి ఎలమంచయ్య ఇంటిదగ్గర చీదేళ్ల గ్రామంలో నివసిస్తూ ఉండేది.ఆమెకు ఫిట్స్ వ్యాధితో పాటు మతిస్థిమితం బాగాలేక,మే 29వ తారీకు మధ్యాహ్నం కొబ్బరి నూనె తెచ్చుకుంటానని చెప్పి కిరాణంషాప్ దగ్గరకు వెళ్లినది. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో చుట్టుపక్కల గ్రామాలలో పొలాల దగ్గర బంధువుల ఇళ్లలో ఆమెకోసం పలుచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో జూన్ 1వ తారీఖున పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసినవారు పెన్ పహాడ్ పోలీసు స్టేషన్ ఫోన్ నెంబర్ 8712686032 కు,తప్పిపోయిన మహిళ కుక్కడకు భాగ్యమ్మ తమ్ముడు కీర్తి ఎలమంచయ్య చీదేళ్ల, 9848511656,8247582500 తెలియజేయగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**హాలియా,జూన్2(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి తెలంగాణ తల్లి,మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.కార్యక్రమంలో జిల్లా పార్టీ జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,రాజా రమేష్ యాదవ్,కుందూరు రాజేందర్ రెడ్డి, జూపల్లి శ్రీనివాస్,పిల్లి ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,తక్కెళ్ళపల్లి సైదులు, ప్రసాద్ నాయక్,మజాహర్ మోహినిద్దీన్,గడ్డం రమణయ్య, చేరుపల్లి ముత్యాలు,బాబుద్ధీన్, చవ్వాకుల రాజు,షేక్ అన్వరుద్దీన్, ఎడవల్లి రంజిత్,సుధాకర్ రెడ్డి, బొంగరాల యేసు రాజు, నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మలు, కోలాటాలతో పట్టణంలో భారీ ర్యాలీ**

**వేలాదిగా తరలివచ్చిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది,ప్రజలు**

**మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పలు ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలు, పార్టీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సిబ్బంది వేలాదిగా చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డి.ఎస్.పి.కె రాజశేఖర్ రాజులతో కలిసి జిల్లా స్థానిక సంస్థల ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా బతుకమ్మలు చేతభూని మహిళలు, కోలాట కళాకారులు, తెలంగాణ పాటల డిజె సౌండ్స్ మధ్య కళాభారతి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు సిబ్బంది జాతీయ జెండాలు చేతభూని తెలంగాణ తల్లికి జేజేలు కొడుతూ రాజీవ్ చౌక్ మీదుగా అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, కళాభారతి వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎమ్మెల్సీ, డీఎస్పీలు ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కులమతాలు, పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం




**చిట్యాల జూన్ 02(ప్రజా జ్యోతి)బీ** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోనీ పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ, మండల పరిషత్, మున్సిపాలిటీ,పోలీస్ స్టేషన్ లలో జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో కృష్ణ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ ఎన్ ధర్మ లు జాతీయ జెండా ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని, రాష్ట్ర సాధనలో ఎంతోమంది అమరులు ప్రాణత్యాగం చేశారని వారి ఆశయాల కనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి,నాయబ్ తాసిల్దార్ విజయ, ఆర్ ఐ జానీ షరీఫ్, అదనపు ఆర్ఐ అమర్నాద్ రెడ్డి,మున్సిపాలిటీ మేనేజర్ నూజాహత్ పాతిమ,పలు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జింకను రక్షించిన ఫారెస్ట్ అధికారులు



**తుర్కపల్లి మండలం, జూన్ 2 (ప్రజా జ్యోతి)** తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, పొట్టి మర్రి తండ గ్రామాల మధ్య వ్యవసాయ బావిలో కొండ గొర్రె( జింక) ఆదివారం పడ్డట్టు సమాచారం తెలవడంతో అటవీ శాఖ అధికారులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అహ్మద్ హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకొని అట్టి జింకను గ్రామస్తుల నుండి స్వాధీన పరచుకున్నారు .తుర్కపల్లికి తీసుకొని వచ్చి సోమవారం రోజున పశు వైద్యశాలలో డాక్టర్ తో వైద్యం చేపించి ఆరోగ్యంగా ఉందని నిర్ధారించిన తర్వాత పై అధికారుల ఆదేశాలు మేరకు అటవీ ప్రాంతంలో వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఎర్రజెండా ఎల్లప్పుడు పేద ప్రజలకు అండ



**ఎర్రనామ్ కాలనీ సిపిఐ శాఖ నిర్వహణ.**

**మౌలిక సదుపాయాలు సిసి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలి.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు**

**దామరచర్ల, జూన్ 2,( ప్రజాజ్యోతి ):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను భారత దేశ వ్యాప్తంగా జరుపుకోవాలని నిర్ణయం చేసి గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం దామరచర్ల మండలం ఎర్రనామ్ కాలనీలో సిపిఐ గ్రామ శాఖ సమావేశాన్ని కోట అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బంటు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర నామ్ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారన్నారు. ముఖ్యంగా వర్షం వచ్చే సమయంలో నడవాలన్నా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యుద్ధ ప్రాతిపదిక పైన ఎర్ర నామ కాలనీకి రోడ్లు వేసి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తీర్చాలనివారన్నారు.ఒకవేళ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజలను సమీకరణ చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఎర్రనము కాలనీ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఇండ్లు నిర్మాణం చేసుకోలేదని ప్రస్తుతం ఇవ్వబోతున్న ఇందిరమ్మ ఇండ్లు ఎర్రన కాలనీకి ఎక్కువగా కేటాయించి వారికి ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య పోలిపల్లి ఉదయ్ కుమార్ సులేమాన్ కోట శు ద్ధ బోయిన రాములు శంకర్ శెట్టి జ్యోతి జమ్ముల జ్యోతి కోట మౌనిక పోలేపల్లి రాణమ్మ కొమ్ము శైలజ కొమ్ము దేవదానం కొమ్ము ఎలిశమ్మ కొమ్ము దానమ్మ సుజాత బలుగూరి సుజాత బలుగూరి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్

**తుర్కపల్లి మండలం, జూన్ 2 (ప్రజా జ్యోతి)** తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభ పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశ షెడ్డు ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను, హెలిపాడ్ స్థలాన్ని అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పార్కింగ్ స్థలాలను నేటి నుండి పోలీసుల అధీనంలోకి తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,డిపిఓ సునంద, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, డిఆర్డిఓ నాగిరెడ్డి ఇరిగేషన్ డి ఈ శైలేందర్, డిఎంహెచ్వో మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు తుర్కపల్లి మండలం, జూన్ 2 (ప్రజా జ్యోతి) తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభ పనులను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సమావేశ షెడ్డు ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను, హెలిపాడ్ స్థలాన్ని అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి ,భాస్కర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సభ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పార్కింగ్ స్థలాలను నేటి నుండి పోలీసుల అధీనంలోకి తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల



అధికారులు అందుబాటులో ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,డిపిఓ సునంద, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, డిఆర్డిఓ నాగిరెడ్డి ఇరిగేషన్ డి ఈ శైలేందర్, డిఎంహెచ్వో మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,విద్యుత్ శాఖ, ఇరిగేషన్ శాఖ, నీటిపారుదల శాఖ, అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా “తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు”



**భూదాన్ పోచంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి)** మండల పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం రోజున వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో,మార్కెట్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో వివిధ రాజకీయ పార్టీలు జాతీయ జెండా ఎగుర వేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జెండా ఎగరవేశారు. అనంతరం తెలంగాణ ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీఓ భాస్కర్ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ఎస్ఐ భాస్కర్ రెడ్డి డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు ఆర్ఐ వెంకట్ రెడ్డి అధికారులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుడు కాదు

### దమ్ముంటే బహిరంగ చర్చకు రా నీ అవినీతి తేలుస్తా...!

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ సవాల్



**మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజాజ్యోతి ):** సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టుడు కాదు... దమ్ముంటే బహిరంగ చర్చకు రా... మీ అవినీతి లెక్కలతో సహా తెలుస్తా.. అంటూ బహిరంగ సవాల్ విసిరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం కళాభారతిలో జరిగిన సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా పేరువెల్లడించకపోయినప్పటికీ ఇది తాజా మాజీ ప్రజా ప్రతినిధిని ఉద్దేశించి చేసినట్లు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు. ఇటీవల ప్రధాన డ్రైనేజీ కాలువల మరమ్మత్తు పనుల సందర్భంలో, మొక్కలు నాటకుండానే బిల్లులు కాజేసారంటూ, అమరవీరుల స్తూపానికి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడం లేదంటూ తదితర అనేక అంశాలలో ఆ మాజీ ప్రజా ప్రతినిధి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టిన విషయం సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. ఈ నేపథ్యంలో 15 ఏళ్లుగా ఒక ప్రభుత్వ సంస్థ ను అడ్డాగా చేసుకొని ఏలిన వ్యక్తి, అనేక అవినీతికి పాల్పడి,పట్టణ అభివృద్ధిని మరిచి నేడు తన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడటంతో ఓర్చుకోలేక సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడని ఎద్దేవా చేశారు. 15 సంవత్సరాల క్రితం నీ కుటుంబ స్థితిగతులేమిటి ఆస్తిపాస్తులు ఏమిటి, ఇప్పుడు ఉన్న పరిస్థితి ఏమిటో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ప్రతిదీ లెక్కతో సహా ఆ మాజీ ప్రజా ప్రతినిధి అవినీతి లెక్కలు చూపిస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కి ఎక్కి తన అవినీతిని తానే బయటపెట్టుకుంటున్నాడని ఎరక్కపోయి ఇరుక్కుంటున్నాడని ఎమ్మెల్యే అన్నారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న గ్యాప్ మరోసారి బయటపడినట్లు అయిందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎస్పిఆర్ పాఠశాలపై తక్షణమే చర్యలు చేపట్టాలి



**రామావత్ వినోద్ నాయక్ ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు**

**కొండమల్లేపల్లి, జూన్ 2,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ఎస్పిఆర్ పాఠశాల పేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్నా పాఠశాలపై చర్యలు తీసుకోనీ వెంటనే ఆ పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్) దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ వినోద్ నాయక్ సోమవారం హైదరాబాదులోని బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక పాఠశాల గుర్తింపు కలిగి ఉండి అదే పాఠశాల పేరుపై కాకుండా ఎస్పిఆర్ పేరిట అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను మభ్యపెట్టీ మోసగిస్తూ అక్రమ అడ్మిషన్లు చేసిన పాఠశాల మరియు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా ఎస్పిఆర్ పాఠశాల తో పాటుగా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి వాటిపైన కూడా చర్యలు తీసుకోవాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మెరిసిన గిరిజన ఆణిముత్యం



**మఠంపల్లి జూన్ 2 ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా లక్షలాదిమంది మంది జేఈఈ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి.మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన భూక్యా కోటేష్ ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టాడు.అతని తల్లిదండ్రులు భుక్యా రవీందర్ సీతమ్మ ఒక ఎకరం పొలంతో పాటు రోజువారి కూలి పనులకు వెళ్తూ తమ కుమారుడును మంచి విద్యతో పెంచారు.పేదరికం ఉన్న వారు తన పిల్ల గాడికి మంచి భవిష్యత్తు కోసం వారు అనేక త్యాగాలు చేశారు.అద్భుతమైన కృషి కోటేష్ జీవితంలో ముద్రవేసింది.సోమవారం వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రాష్ట్రంలో ఎస్టీ కేటగిరిలో 238 ర్యాంకు సాధించారు.జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి భూక్యా కోటేశ్ నాయక్ పలువురు గిరిజన సంఘ నాయకులు,గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్త చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి**





**భువనగిరి,జూన్ 2 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ,దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి.జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి,జెండాను ఎగరవే శారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.కే సీఆర్ నాయకత్వంలో,14 సంవత్స రాలుచేసిన సుదీర్ఘ పోరా టాలను జ్ఞాపకం చేసుకు న్నారు.అనేక ఇబ్బందులకు గురై సాధించిన తెలంగాణను గత,10 సంవత్సరాలలో అనేక సంక్షేమ,పథకాలను చేపట్టి అభివృద్ధి పథంలో తీసుకెళ్లటం జరిగింది.కానీ మోసపూరిత మాటలతో తెలంగాణప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ టంలో,విఫలమయ్యారని ఘాటుగా విమర్శించారు ప్రజల,పక్షాన పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని, ఎటువంటి పోరాటాలకైన కార్యకర్తలు,సిద్ధంగా ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మాజీ శాసన సభ్యులు కూసు కుంట్ల గౌడ్,గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మహిళ నాయకులు సిద్దుల పద్మ,రోజా,యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమెర్,నితీష్ నాగారం సూరజ్, ఉదయగిరి ఆకాష్ రాజ్ మోత్కుపల్లి అజయ్,మైనారిటీ నాయకులు ఖాజా అజీమోద్దీన్,ఎండీ నయీమ్ ఎండీ ఇస్మాయిల్ అంజద్, రహీం,షాకేర్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సందర్శకులు శిల్పారామం కు విచ్చేసి చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించాలి



**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
**భువనగిరి ఎమ్మెల్యే కుంభం**
**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి,జూన్ 2 (ప్రజాజ్యోతి)** సోమవారం యాదగిరిగుట్ట లోని మినీ శిల్పారామం ను భువనగిరి,పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమం తరావు,శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు కలసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పచ్చదనం గా శిల్పారామంను చూసి ముఖ్య అతిథులు,సంతోషం వ్యక్తం చేశారు.చేనేత హస్త కళాకా రులకి యాదగిరిగుట్టలో ఒక వేదిక దొరకడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు.గుట్టకు వచ్చే సందర్శకులు శిల్పారామం ను కూడా,విచ్చేసిచేనేత హస్తకల కారులను ప్రోత్సహిం చవలసిందిగా,వారు కోరారు. అనంతరం బోటింగ్లో షికారు చేశారు. ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదర్శి తంగెల్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోదాడ టౌన్, జూన్ 2 (ప్రజా జ్యోతి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదాడ లో చదివి 1974-75 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ కలయిక వేడుకను సోమవారం ఘనం గా జరుపుకున్నారు . ఈకార్యక్రమానికిపూర్వఉపాధ్యాయులువిద్యా సాగర్, ఇక్బాల్ అహ్మద్ , శేషయ్య ,ఆశీర్వాదం వెంకట రెడ్డి, ప్రస్తుత హెడ్ మాస్టర్ ఎండి సలీమ్ షరీఫ్ హాజరై వారి సందేశాలు ఇచ్చి గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు .పూర్వ విద్యార్థులుచిన్ననాటిజ్ఞాపకాలనునెమరువేసుకున్నారు ఆత్మీయ ఆలింగనాల మధ్య కార్యక్రమం కోలాహలం గా జరిగింది . ఆతరువాత స్కూల్ లో జ్ఞాపకంగా మొక్కలు నాటారు.అల్తాఫ్ హుస్సేన్ , యాదా రమేష్ , కోట తిరుపతయ్య , విజయశ్రీ , ఇస్మాయిల్, పైడిమర్రి రమేష్ , పీతాంబర్ రావు , ఈ ఆత్మీయ కలయిక సమన్వయము చేశారు .ఈ బాచ్ తరఫున స్కూల్ కు ఏదైనా మంచి సహాయం చేయాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చిట్యాల జూన్ 02 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఎలికట్టే, నేరడ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిమినేడు పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఏనుగు రాఘుమరెడ్డి, ఎలికట్టె గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, నేరడ గ్రామంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎందరో మహనీయులు మనకు ఆదర్శమని, వారి పోరాటపటిమను భవిష్యత్తు తరాలకు కూడా తెలిసేలా చాటి చెప్పాలని వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. అమరుల త్యాగాలను చూసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ స్వరాష్ట్రాన్ని ప్రకటించి యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఎలికట్టే పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్,కొంపెల్లి వెంకటరెడ్డి,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,కారోబార్ ముషం శ్రీనివాస్, వెలిమినేడు మాజీ సర్పంచ్ దేశబో యిన మల్లమ్మ, అధికారులు ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చిట్యాల జూన్ 02(ప్రజా జ్యోతి)బీ** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీను జాతీయ పతాకం ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం చిట్యాల పట్టణంలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 1 వరకు వివిధ వార్డులలో శానిటైజేషన్ మెప్మా స్కూల్ క్యాంపైన్లు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ లాంటి వివిధ కార్యక్రమాలలో వంద రోజులు యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. వందరోజుల ప్లాన్లో భాగంగా మొదటిరోజు మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు,మాజీ వైస్ చైర్మన్ కురెళ్ళ లింగస్వామి, మున్సిపల్ మేనేజర్ ముజాతా ఫాతిమా, జడల చిన్న మల్లయ్య యాదవ్, జిట్టా నగేష్, కోనేటి కృష్ణ, ఎస్కే ఇబ్రహీం, సిలువేరు శేఖర్,బొబ్బలి రామ్ రెడ్డి, రేమిడల లింగస్వామి,పోలపల్లి సత్యనారాయణ,రుద్రవరం యాదయ్య,ఆగు అశోక్, తదితరులు పాల్గొన్నారు

# 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

**మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన**





**మునుగోడు,: జూన్, 02 (ప్రజా జ్యోతి )న్యూస్.....**శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన తర్వాత మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ప్రజలందరూ ఒక్కటే జెండాగా ఉండాలని మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలి ప్రతి ఒక్కరు ఆలోచనలు కూడా అదే విధంగా ఉండాలని ప్రతి మనిషిలో కూడా నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ఉండడం అవసరం అన్నారు కానీ నేను అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ ప్రతి మనుషులు రక్తంలో లోని కూడా దేశభక్తి అనే భావన ఉండాలి మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యం గా ఉన్నాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి ఈ జెండా పండుగలు జరుపుకోవాలని కానీ నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అని నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి అప్పుడే ప్రజల మనసుల్లో స్వార్థంతో ఆలోచించే వారు నాయకులు కాలేరు అని చెప్పుకొచ్చారు ఈ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నాది కాదు మునుగోడు ప్రజల ఆస్తి అని ప్రతి సామాన్యుడు కార్యకర్త ఇక్కడికొచ్చి చెప్పుకోవచ్చు అని మాట్లాడారు ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, మండల నాయకులు,రాష్ట్ర నాయకులు, ప్రజలు పోలీస్ డిపార్ట్మెంట్, మండల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు





**నాంపల్లి,జూన్,02(ప్రజాజ్యోతి):**తెలంగాణ 2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా ఏర్పడిన సందర్భంగా మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు వివిధ పాఠశాలల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో గుగులోత్ దేవా సింగ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శర్మ, పోలీస్ స్టేషన్లో ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో శ్రీనివాసరావు, గాంధీజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడీ శ్రీనివాసులు, డైరెక్టర్ కర్నాటి నాగరాజు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, గ్రామపంచాయతీ, గ్రంథాలయం,వివిధ పార్టీ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. 1969నుండి 2014 వరకు వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ప్రాణాలు అర్పించారు. రాష్ట్ర సాధన కోసం పెద్ద ఎత్తున మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అదేవిధంగా రైతులు, ప్రజలు విద్యార్థులు కదం తొక్కారు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక, అసమానతలను తొలగించటానికి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది తెలంగాణ ప్రజలు పోరాటాల పోరాటాల ఫలితమే ఈ మన తెలంగాణ ఏర్పడిందన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పలువురు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చండూరు జూన్ 2 (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం చండూరు మున్సిపాలిటీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ జాతీయ జెండా ఎగరవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ సచ్చుడో. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో, సీమాంధ్ర పాలకుల కబంధ హస్తాలలో అనచివేతకు గురవుతున్న తెలంగాణను ఇడిపించి, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ, 60 ఏళ్ల కల తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నెరవేర్చారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నిలిపారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉంటారని తెలిపారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుంటి వెంకటేశం,తేలుకుంట్ల జానయ్య, తేలు కుంట్ల చంద్రశేఖర్ , పున్న సైదులు, భూతరాజు, స్వామి, వెంకన్న,ఇరిగి రామన్న ఇరిగి రామకృష్ణ, జగదీష్ , పోలె లోకేష్, జుర్రిగల వెంకన్న, నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా మాసోత్సవాలు



**చిట్యాల జూన్ 02(ప్రజా జ్యోతి)బీ** 11వ యోగ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుస్ డిపార్ట్మెంట్, చిట్యాల హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా మాసోత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన యోగా కార్యక్రమం లో కమిషనర్ దండు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఆనందంగా ఉండాలంటే యోగా ఎంతో అవసరమని, యోగా సాధన, ధ్యానం చేయడం ద్వారా అనేక రోగాల నుంచి దూరంగా ఉండవచ్చున్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో సిబ్బందిచే యోగా శిక్షణ చేయించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నుజహత్ ఫాతిమా చిట్యాల ఆయుష్ హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ తయ్యుబా కౌసర్, సీనియర్ యోగ ఇన్స్పెక్టర్ కే భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, ఫార్మసిస్ట్ సరిత, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పోచంపల్లి బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి..




**బ్యాంకు చైర్మన్ తడక రమేష్**

**ఘనంగా కొండమల్లేపల్లి పోచంపల్లి బ్యాంక్ ప్రధమ వార్షికోత్సవం**

**ఖాతాదారుడి నామినికి పిఎంఎంజెవై ఆక్సిడెంటల్ చెక్కు అందజేత**

**కొండమల్లేపల్లి, జూన్ 02(ప్రజా జ్యోతి )** పోచంపల్లి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేష్ ఖాతాదారులకు సూచించారు. సోమవారం కొండమల్లేపల్లి పోచంపల్లి బ్యాంకు వార్షికోత్సవం, ఖాతాదారులతో సమావేశంలో సీఈఓ శ్రీ సీత శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులకు ఎల్లవేళలా సేవలందించడానికి బ్యాంకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, కొండమల్లేపల్లి ప్రాంతానికి చెందిన వ్యాపారస్తులు,రైతులు, ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు అందజేస్తున్న బ్యాంకు పోచంపల్లి బ్యాంక్ అన్నారు. అదేవిధంగా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మేగావత్ తావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతుడి కుటుంబానికి బ్యాంకు నందు ఖాతా ఉన్నందున ప్రమాద బీమా కింద నామినికి లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఒక సంవత్సరం లోనే బ్రాంచ్ యొక్క డిపాజిట్లు ఆరు కోట్లు, లోన్స్ 13 కోట్ల 50 లక్షలు, మొత్తంగా 19 కోట్ల 50 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని, ఇట్టి వ్యాపారానికి సహకరించిన కొండమల్లేపల్లి పట్టణ వాసులకు ఖాతాదారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పులిజాల సతీష్, అకౌంటెంట్ వనం భాగ్యశ్రీ, ఆఫీసర్లు గంజి శివకుమార్, పోలపల్లి కోటయ్య, సామలేటి రమేష్, సత్యనారాయణ,ఖాతాదారులు చిట్టేడు ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, పాంపాటి శ్రీధర్, వినోదాచారి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో భారత సైన్యాన్నికి సంఘీభావంగా "తిరంగా ర్యాలీ"








**భూదాన్ పోచంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి)** పహల్గం ఉగ్రదాడికి ప్రతికరంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయులు విగ్రహాలకు పువ్వుల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ మన దేశ సరిహద్దులను దాటి టెర్రరిస్టులు వచ్చి అమాయకులైనటువంటి టూరిస్టను మీరు హిందువుల మీరు ముస్లింస్లా అని చెప్పి వాళ్ళను వాళ్ళ భార్యలు పిల్లల ముందే కిరాతకంగా 26 మంది అమాయకపు హిందూ మహిళల యొక్క నుదుటికుంకుమ బొట్టు తగూఢచారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడు రోజుల్లో కాదు మూడు గంటల్లో కాదు 30 నిమిషాల్లో 11 స్థావరలపై దాడులు చేసి నిర్వీర్యం చేయడం జరిగింది అన్నారు. భారత సైనికుల వీరోచిత పోరాటం చేసిన వీరులకు సెల్యూట్ చేయడమే తిరంగా యాత్ర ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాయ దశరథ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్ పట్టణ అధ్యక్షుడు డబ్బికారి సాయిష్ మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రాజు యాదవ్ జిల్లా నాయకులు యెన్నం శివకుమార్ చిక్క కృష్ణ సురగంటి రంగారెడ్డి మేకల చొక్కా రెడ్డి గంజి బసవలింగం పలకడి బసవయ్య బండిరాల సుశీల తండ రమేష్ కొత్తం శంకర్ కేసరం కృష్ణారెడ్డి ఏలే శ్రీనివాస్ గొలనుకొండ ప్రభాకర్ చీరాల లింగయ్య కటకం జ్ఞానేశ్వర్ చిటికలు అమ్మదాస్ ఇడమోని అంజి యాదవ్ మూటపురం రవి బేతి నిఖిల్ ఇడమో నీ బాలయ్య కొండ నరేందర్ బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పటల్లో దోపిడీపై చర్యలు తీసుకోవాలి

*బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్.*

**మునగాల జూన్ 02 (ప్రజా జ్యోతి) :-** జిల్లాలో వరుసగా జరుగుతున్న భృణ హత్యలు ప్రైవేట్ హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ డబ్బుల కోసం పసి పిల్లలను చంపేస్తున్న హాస్పటల్లో పై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో సోమవారం నాడు నూతన డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ కి వినతిపత్రం సమర్పించి ఈ సందర్భంగా పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని ఆడపిల్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు క్రమక్రమేనా ఇలాంటి సంఘటనలు జరిగితే మాతృత్వమే అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్లో స్కానింగ్ సెంటర్ లపై నిగా ఉంచాలని డాక్టర్ అనుమతి చీటీ లేకుండా మెడికల్ షాప్ వారు అబార్షన్ టాబ్లెట్ ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆడపిల్లలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని తల్లిదండ్రులు కూడా ఆడపిల్లని ఇంటికి బంగారం లాగా చూసుకోవాలని జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియాను కట్టడి చేయాలని వినతి పత్ర సమర్పించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ప్రజలకు అన్యాయం జరిగినట్లు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని అలాగే ప్రైవేట్ హాస్పటల్ స్కానింగ్ సెంటర్లను పరిశీలిస్తామని తప్పులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు మేక నాగేశ్వరావు పాల్గొన్నారు?



# నడిగూడెంలో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం.

**నడిగూడెం ,జూన్ 2, ప్రజా జ్యోతి:** వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా పెట్రోల్ బంక్ యజమానులు సేవలందించాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి కోరారు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆంజనేయ ఫీలింగ్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం పంపును ప్రారంభించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ కంపెనీ నిబంధనలకు అనుగుణంగా పెట్రోల్ బంక్ యాజమాన్యం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్, బంకు



యజమాని యుగంధర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**పాలక వీడు, జూన్ 2 ( ప్రజా జ్యోతి )** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అలుపెరగని పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాధించడం జరిగిందని, ఎంతోమంది అమరుల ఆశయాలను నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. సాధించిన రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ హయాంలో ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ జెండానే శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



**పాలక వీడు, జూన్ 2 ( ప్రజా జ్యోతి ):** పాలకీడు మండల కేంద్రంలో సోమవారం రోజు తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మండల తాసిల్దార్ ఆఫీస్ లో ఇన్చార్జి తాసిల్దార్ కమలాకర్, మండల పరిషత్ ఆఫీసులో ప్రత్యేక అధికారి శంకర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లక్ష్మీ నరసయ్య జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరులు ప్రాణత్యాగం వలన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అమరుల ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్, నాగరాజు, చంటి, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, మండల పరిషత్ ఆఫీస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు

## పత్తి విత్తనాల దుకాణంలో తనిఖీలు

**మునుగోడు: జూన్ 02. (ప్రజా జ్యోతి )న్యూస్...** మునుగోడు మండల కేంద్రంలోని విత్తనాల దుకాణంలో

సోమవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలోని విత్తనాలను పరిశీలించారు విత్తనాల కంపెనీలు, వాటి యొక్క రసీదు లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ప్రతి ఒక్క దుకాణదారుడు ప్రతి రైతుకు రసీదు ఇచ్చే విధంగా ఈ యొక్క రైతు నష్టపోకుండా చూడాలన్నారు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని వివరించారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మినచో కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఎస్ పద్మజ, సీడ్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ వి సంతోషి,




తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండ

-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**మునగాల జూన్ 02 (ప్రజా జ్యోతి) :-** జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం



రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వీరబోయిన రవి, వట్టెపు సైదులు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, కొప్పుల రజిత,మిట్టగనుపుల ముత్యాలు, కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, జూలకంటి విజయలక్ష్మి, మేకన బోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట తహసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న నష్టపోయిన ఉద్యమకారులు

**రాజాపేట, జూన్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నష్టపోయి కష్టపడ్డ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమం సమయంలో కేసులు నమోదై ఐదు సంవత్సరాలపాటు కోర్టుల చుట్టూ తిరిగిన ఉద్యమకారులు సోమవారం తహసిల్దార్ ఇంద్రాకర్ అనితకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజు వారు తహసిల్దార్ కు తహసిల్దార్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు.

తెలంగాణ ఉద్యమకారులకు గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బస్సు పాసులు అందించాలని 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని 30 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. 2009 డిసెంబర్ మాసంలో తెలంగాణ ఉద్యమం సమయంలో తమపై కేసులు నమోదు కాగా ఐదు సంవత్సరాల పాటు కోర్టు చుట్టూ



తిరిగి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోయినట్లు వివరించారు. న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ల శ్రీనివాసులు, మేడిశెట్టి నరేందర్, కే శంకర్, నీల బిక్షపతి, ఎడ్ల సత్తిరెడ్డి,జెల్ల వెంకటయ్య, జూలుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, చింతల దాస్, శంకర్, ఏ. నరసింహులు, స్వరూప లు రాజాపేట తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మారోజు కుమారస్వామి ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.

## అండర్ పాస్ నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే:వేముల



**చిట్యాల జూన్ 02(ప్రజా జ్యోతి)**బీచిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై బస్టాండ్ దగ్గర నిర్మాణం చేస్తున్న మట్టికట్ట పనిని అండర్ పాస్ నిర్మాణాన్ని పరిశీలించి ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు ఇంజనీర్ ప్రవీణ్, సూపర్వైజర్ బెస్వేందర్ తో మాట్లాడి అండర్పాస్ నిర్మాణం పనుల వివరాలను అడిగి తెలుసుకొన్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలరీత్య అండర్పాస్ నిర్మాణం అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులకు లెటర్ రాసి మాట్లాడి ఒప్పేయడం జరిగింది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సహకారంతో అండర్ పాస్ నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు ఎత్తు 10 వెడల్పు11అండర్ పాస్ నిర్మాణం చేయడం జరుగుతుందని అధికారులను త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్,కాటం వెంకన్న,జడల చిన్న మల్లయ్య,ఎద్దులపూరీ కృష్ణ,రెమిడాల లింగస్వామి,బోడ స్వామి,పోకల అశోక్,దేశపాక రాజేష్,బొబ్బలి రాంరెడ్డి,పోకల యేసు రత్నం, సిలువేరు శేఖర్, ఏర్పుల పరమేష్,చెరుకుపల్లి శ్రీశైలం,సాగర్ల గోవర్ధన్, దామనూరు అశోక్,పోషబోయిన నరసింహ, బోడ శ్రీను,చోలేటి శ్రీకాంత్, రుద్రారపు లింగస్వామి,వనమా నిఖిల్,ఎస్కె కరీం తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకున్న ఇందిర



**నాంపల్లి,జూన్, 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నల్గొండ జిల్లా ప్రేరేర్ గ్రౌండ్లో నాంపల్లి మండలం పెద్దాపురం ఐకెపి సెంటర్కు బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు గాలెంక ఇందిర, సీసీ సత్యనారాయణ కు తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రశంస పత్రం, షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పిడి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గాలెంక ఇందిర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఐకెపి సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహాయ సహకారాలు అందించిన రైతులకు, లారీ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ది

గ్రామ మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్

**గరిడేపల్లి,జూన్ 02(ప్రజా జ్యోతి):** కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వెంకట్రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో బిఆర్ఎస్ దిమ్మె వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఉన్నప్పుడే గ్రామాలు సకల సౌకర్యాలుగా అభివృద్ధి చెందిందయని,గల్లీ గల్లీకి సిసి రోడ్లు పోసుకున్నామని అన్నారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని పల్లె ప్రకృతి వనం,స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి కెసిఆర్ సంక్షేమ పథకాలు అందాయని ప్రతి ఒక్కరూ కేసీఆర్ కు బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన సైదులు,చెవుల వీరబాబు,కుర్ర గంగరాజు చెవుల సైదులు, గాంధీ,సైదులు,సైదులు,అంజి, గ్రామ మహిళలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీ - శశాంక

**చింతలపాలెం, జూన్ 2 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. 50 శాతం సబ్సిడీతో ప్రస్తుతం 30 కింటాలు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి శశాంక్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం (జూన్ 4) నుంచి విత్తనాల పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు. ఒక్కో రైతుకు 2.5 ఎకరాలకు ఒక బస్తా చొప్పున 30 కిలోల బస్తా విత్తనం ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ. 2138 సబ్సిడీ మంజూరైన ఈ విత్తన బస్తా రైతులకు రూ. 2138 కు లభిస్తుందని, విత్తనాల కోసం రైతులు తమ పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**తుంగతుర్తి, జూన్ 2, (ప్రజా జ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కట్ల ఉపేందర్ (45) ఆర్థిక ఇబ్బందులు పడుతూ తట్టుకోలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.గమనించిన అతడి భార్య ప్రథమ చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మరణించినట్లు తెలిపారు. అతడు భార్య కాట్ల స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.


## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**చింతలపాలెం జూన్ 2 (ప్రజా జ్యోతి):-** చింతలపాలెం మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పలు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు, చింతలపాలెం మండలం తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భూపాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై సందీప్ రెడ్డి, చింతలపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి జాతీయ జెండాను ఆవిష్కరించారు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడటం వల్ల పలు రంగాల్లో గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు, ఆయా కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ కుమార్, బంకు యజమాని యుగంధర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బుస్సా జనార్ధన్ కు నివాళులు



**చిట్యాల జూన్ 02(ప్రజా జ్యోతి) :** చిట్యాల పట్టణంలో టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సా శ్రీనివాస్ బుస్సా సోదరుడు బుస్సా జనార్ధన్ ఇటీవల కాలంలో మరణించగా సోమవారం నాడు ఆయన సంతాప కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆయన వెంట వనమా వెంకటేశ్వర్లు,ప్రొద్దుటూరు శ్రీనివాస్, ఇమ్మడి వెంకన్న,ఇమ్మడి విజయ్,కొమ్ము గిరి, కారంపూరి మధు,వెంకట్ రెడ్డి,చేన్నోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తులసి హాస్పిటల్ ప్రారంభం

తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



**నల్గొండ జూన్ 2 (ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆదివారం డీవీకే రోడ్డులో గల భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న తులసి హాస్పిటల్ ను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రమాదం జరిగినప్పుడు ఎక్కడో హైదరాబాదుకు వెళ్లకుండా నల్గొండ పట్టణంలోనే మల్టీపర్పస్ హాస్పిటల్ గా వైద్య సేవలు అందించుకోవాలని జిల్లా ప్రజలకు మంత్రి సూచించారు. జానారెడ్డి మాట్లాడుతూ.. తులసి హాస్పటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించబడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తులసి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ సంతోష్ రెడ్డి కల్పన, సత్యనారాయణ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ పెరిక హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోగారి రామకృష్ణ, కట్టెల శివ మారపాక నరేందర్ , కుడుతల నాగరాజు, బైరు సైదులు గౌడ్ సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు, చిత్రం శ్రీనివాస్ హాస్పటల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి భూభారతి రెవిన్యూ సదస్సులు
# తహసీల్దార్ రామకృష్ణారెడ్డి

**మునగాల జూన్ 02 (ప్రజా జ్యోతి):-** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి రెవెన్యూ చట్టం పై అవగాహన కల్పిస్తూ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడానికి ఈనెల 3 నుంచి 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మునగాల మండల తహశీల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు. 3వ తారీఖున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోక్కిరేణి గ్రామంలో, 4 తారీకున ఎంపీపీ ఎస్ గణపవరం గ్రామంలో, 5 వ తారీఖున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకు పాములలో, 6 వ తారీఖున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బరాకతి గూడెంలో, 9 వ తారీఖున జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కలుకోవా గ్రామంలో, 10 వా తారీకున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేపాలలో, 11 వ తారీఖున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడువాయిలో, 12 వా తారీకున సయ్యద్ ముజావారిపేట సహకార సంఘం కార్యాలయ సముదాయము నందు, 13 వ తారీఖున ఎంపీపీ ఎస్ మాధవరం గ్రామంలో,16 వ తారీఖున జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నేలమర్రి గ్రామంలో 17వ తారీకున జిల్లాకు పరిషత్ ఉన్నత పాఠశాల మునగాల గ్రామంలో భూ భారతి చట్టంపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులను రైతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు



సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. భూ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని మీ యొక్క భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ అన్నారు.

## ప్రజా సంక్షేమం.. పారదర్శక సుపరిపాలన అందించడమే ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

నిరాహార దీక్ష, మంత్రి పదవికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రజల ఆకాంక్షను ఢిల్లీ పెద్దలకు తెలియజేశామన్నారు.

రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్-2047 విజన్' డాక్యుమెంట్‌ను రూపొందించాం. ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేశాం.



జిల్లాలో 2,33,981 మంది రైతులకు రూ.2044.83 కోట్ల మేర రుణమాఫీ చేశాం. రైతు భరోసా ఎకరానికి రూ.6 వేల చొప్పున 4,33,543 మంది రైతులకు రూ.413.99 కోట్లను వారి ఖాతాల్లో జమచేశాం. 5,91,729 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచాం.

మహాలక్ష్మి పథకం ద్వారా 4.64 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా జిల్లాలో 2,34,994 మంది లబ్ధిదారులకు 6,47,822 సిలిండర్లు ఇవ్వగా.. ప్రభుత్వ రాయితీ కింద రూ.18.58 కోట్లను మంజూరు చేసింది.

భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.12వేల ఆర్థికసాయం అందించేందుకు 25,603 కుటుంబాలను గుర్తించాం. 4,84,210 మంది కుటుంబాలకు సన్నబియ్యాన్ని అందిస్తున్నాం.

జిల్లాలో 19,698 ఇళ్లు కేటాయించగా.. మొదటి విడతలో 1,906 గృహాలు మంజూరు అయ్యాయి. 610 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి.

బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు కింద కొత్తగా 10,100 ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకువచ్చాం. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూ.66.12 కోట్లతో 12,454 ఎకరాల మేర భూసేకరణ చేపట్టాం.

నల్గొండ, మునుగోడు నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్' పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. టాటా టెక్నాలజీస్ సంస్థ రూ.31.5 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.4.74 కోట్లు ఖర్చు చేసి అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లుగా ఆధునీకీకరణ పనులు పూర్తి చేస్తున్నాం. నల్గొండ ఐటీఐ ప్రాంగణంలో రూ.20కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం.

నల్గొండ పట్టణంలో లతీఫ్ సాహెబ్ గుట్ట, బ్రహ్మంగారి మఠం, శివాలయం గుట్ట ఘాట్‌రోడ్ల నిర్మాణానికి రూ.140 కోట్లు మంజూరు కాగా పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు విభాగాల కోసం రూ.46 కోట్లు మంజూరు కాగా పనులు ప్రారంభంలో ఉన్నాయి.

యువత చెడువ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు పోలీస్‌శాఖ యువతేజం పేరుతో మెగాజాబ్ మేళా నిర్వహించి 3,433 మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

జిల్లా కేంద్రంలోని పోలీస్ మైదానంలో సోమవారం ఏర్పాటు చేసిన అవతరణ వేడుకలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాపోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. దేశభక్తి పాటలపై చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను అలరింపజేశాయి. పోలీస్‌శాఖ, డీఆర్‌డీఏ, వైద్యఆరోగ్యశాఖ, సంక్షేమశాఖలు, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన నిర్వహించగా.. డీఆర్‌డీఏ శకటానికి గుర్తింపు లభించింది. అనంతరం జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

**పక్కాగా ప్రణాళిక అమలు**

నల్గొండ జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: పురపాలికల్లో 100 రోజుల ప్రణాళిక పటిష్ఠంగా అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని సోమవారం జడ్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలు అమలులో జిల్లాను ముందుంచాలని సూచించారు. అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఏవో మోతిలాల్, పుర కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎన్ వి సుబ్బారావు**




**పాలక వీడు, జూన్ 2 ( ప్రజా జ్యోతి ):** పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగఫలం తెలంగాణ అని, కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశంతో ఏర్పడ్డ తెలంగాణ, ఆ యొక్క లక్ష సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్,హౌసింగ్ ఏఈ నాగరాజు,మహిళా కాంగ్రెస్ జ్యోతి, కే శ్రీనివాసరావు, అంబటి శేషు, చంటి,మల్లేష్,కూరపాటి కోటయ్య, శేషగిరిరావు,నాగేళ్ల సైదయ్య,అంగన్వాడి టీచర్లు వసుంధర,నిర్మల, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భూభారతి సదస్సులు....

**నిడమనూరు, జూన్ 02(ప్రజాజ్యోతి):** నిడమానూరు మండలంలో భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా జూన్ 3వ మంగళవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సందర్భంగా నిడమనూరు మండలంలోని రెవిన్యూ



గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు రెవిన్యూ గ్రామాల వారీగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 3న వేంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించనున్నారు.భూ యజమానులు,రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవిన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్న భూ భారతి సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే భూ భారతి సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే రెవిన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు,సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయన వెంట డిటి మల్లికార్జున్ ,ఆర్ఐ డి.రాజావిక్రమ్,ఆర్ ఐ సందీప్,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ,సర్వేయర్ విజయ్, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు,సిహెచ్ . జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.